- పాకిస్థాన్‌లో రూ.32కు ఒక కోడిగుడ్డు
- రేడియో జాకీలుగా ముంబై మహిళా ఖైదీలు
- మహిళా టెకీని సజీవ దహనం చేసిన ఫ్రెండ్
- వాట్సాప్ కాల్‌లోనూ సైబర్ మోసాలు
- మూడు నేర బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం

..లోపలి పేజీల్లో

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

హోటల్ గదికి లక్షల్లో అద్దె

అయోధ్యలో అసాధారణ ధరలు

వీఐపీల కోసం యాత్రికుల హోటల్ బుకింగ్స్ రద్దు

› 5


మంగళవారం TUESDAY 26.12.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+8 Pages: 10+8 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 201 ‖ వెల (Price) రూ.6.50 | దత్త జయంతి

మంగళవారం, సూర్యోదయం: 6-43, సూర్యాస్తమయం: 5-49. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం తిథి: పౌర్ణమి మర్నాడు ఉదయం 6-03 వరకు. నక్షత్రం: మృగశిర రాత్రి 10-21 వరకు. వర్జ్యం: లేదు. రాహు కాలం: పగలు 3-02 నుంచి సాయంత్రం 4-25 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-57 నుంచి ఉదయం 9-41 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 10-58 నుంచి రాత్రి 11-50 వరకు. అమృతకాలం: పగలు 1-17 నుంచి పగలు 2-56 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


• నేత్రపర్వం.. అవతరణ దృశ్యం

రాష్ట్రవ్యాప్తంగా క్రిస్మస్ సంబురాలు అంబరాన్నంటాయి. వేలాదిమంది ప్రార్థనలతో చర్చిలు మార్మోగాయి. ప్రఖ్యాత మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలను 2024లో ఏడాదిపాటు నిర్వహించనున్నట్టు డయాసిస్ ప్రకటించింది. మరోవైపు హైదరాబాద్‌లోని కల్వరి టెంపుల్‌లో క్రిస్మస్ వేడుకలకు లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా క్రీస్తు జన్మవృత్తాంతంపై నిర్వహించిన ప్రదర్శనలో ఓ సన్నివేశం.

# పురుషులకు ప్రత్యేకం

## ఒక్కో బస్సులో 20 సీట్లు రిజర్వ్ చేసే యోచనలో ఆర్టీసీ

డిపోలవారీ సమాచారం సేకరిస్తున్న అధికారులు

నివేదికల ఆధారంగా త్వరలో సంస్థ నిర్ణయం

ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కోటాకు యోచన

'మహాలక్ష్మి' పథకంతో రద్దీ పెరగడమే కారణం

హైదరాబాద్, డిసెంబర్ 25 (నమస్తే తెలంగాణ): 'స్త్రీలను గౌరవించడం మన సంప్రదాయం.. వారికి కేటాయించిన సీట్లలో వారినే కూర్చోనిద్దాం'.. ఆర్టీసీ బస్సుల్లో మనం తరచూ చూసే ఈ నినాదం ఇక మారనున్నది. 'పురుషులకు కేటాయించిన సీట్లలో వారినే కూర్చోనిద్దాం' అని ఇకపై కనిపించినా ఆశ్చర్యపోనక్కర్లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన మహిళల ఉచిత బస్సు ప్రయాణంతో పురుషులకు సీట్లు దొరకని పరిస్థితి నెలకొన్నది. చాలాచోట్ల మహిళలు భారీ ఎత్తున బస్సు ప్రయాణాలకు మొగ్గు చూపుతుండటంతో పురుషులకు సీట్లు దొరకడం లేదు. ఆర్టీసీ బస్సుల్లో పెరుగుతున్న రద్దీతో పురుషులు బస్కెక్కే పరిస్థితులు లేకుండా పోతున్నాయి. టికెట్ కొన్న తమకు సీట్లు లేకపోతే ఎలా అంటూ పురుషులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. దీంతోపాటు స్త్రీ, పురుషుల మధ్య ప్రతి బస్సులో వాగ్యుద్ధాలు చోటుచేసుకుంటున్నాయి. మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని అమలు చేసిన ప్రభుత్వం దానికి అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచకపోవడంతో కూడా రద్దీ పెరుగుదలకు మరో ముఖ్యమైన కారణం. ఇలాంటి పరిస్థితుల్లో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని టీఎస్ఆర్టీసీ యాజమాన్యం ›2వ పేజీలో

# రేషన్‌కార్డు లేనోళ్లకు దరఖాస్తులెట్లు?

## ఆరు గ్యారెంటీలకు అర్హతపై కొరవడిన స్పష్టత



తెల్లకార్డే ప్రామాణికమని ఇప్పటికే సర్కార్ ప్రకటన

మరి కార్డులేని వారి దరఖాస్తులు పరిగణిస్తారా?

కొత్త రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేయొచ్చా..?

మంజూరయ్యే దాకా గ్యారెంటీలకు గడువుంటదా?

'ప్రజాపాలన' అప్లికేషన్లపై ప్రజల్లో ప్రశ్నలెన్నో..

***ఓ కుటుంబానికి 12 ఏండ్ల కిందట రేషన్‌కార్డు మంజూరైంది. భార్య, భర్త, ముగ్గురు పిల్లలు మొత్తం ఐదుగురు లబ్ధిదారులుగా ఉన్నారు. కొన్నేండ్లకు ముగ్గురు పిల్లలకు పెండ్లిళ్లయ్యాయి. కూతురు అత్తవారింటికి వెళ్లిపోగా, కొడుకులిద్దరు వేర్వేరుగా ఉంటున్నారు. వారికి కూడా సంతానం కలిగింది. ఆ కుటుంబానికి ఒకే యూనిట్‌గా రేషన్‌కార్డు ఉన్నా.. ఇప్పుడు మూడు కుటుంబాలుగా మారిపోయింది. కొడుకులు భార్యాపిల్లలతో అద్దె ఇంట్లో ఉంటున్నారు. సొంతంగా కొత్తకార్డు కోసం వారు చేసుకున్న దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.***

> ఇప్పుడు ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలుకు రేషన్‌కార్డును ప్రామాణికంగా తీసుకొంటున్నట్టు ప్రకటించింది. ఈ నెల 28 నుంచి ప్రారంభం కాబోయే 'ప్రజాపాలన'లో గ్యారెంటీలకు దరఖాస్తులు తీసుకోనున్నట్టు తెలిపింది. మరి పైన పేర్కొన్న కుటుంబం ఏ ప్రాతిపదికన దరఖాస్తు చేసుకోవాలి? ఒకే కుటుంబం గానా? మూడు కుటుంబాలుగానా?

హైదరాబాద్, డిసెంబర్ 25 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారెంటీలను, సంక్షేమ పథకాలను చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజా పాలన' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నెల 28 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు అధికారులు గ్రామాల్లోకి వెళ్లి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆదేశాలు జారీచేశారు. అన్ని పథకాలకు రేషన్‌కార్డే ప్రామాణికమని ఇప్పటికే ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో 'రేషన్‌కార్డు లేనివారి సంగతి ఎలా?' అనే ప్రశ్న ప్రజల నుంచి ఎదురవుతున్నది. వాస్తవానికి రాష్ట్రంలో చాలా కాలంగా కొత్త రేషన్‌కార్డుల మంజూరు కాలేదు. ఉన్న కార్డుల్లో కొత్త సభ్యుల చేర్పు, తొలగింపు వంటి ప్రక్రియ కూడా జరుగలేదు. దీంతో పాత వివరాలే ఇప్పటికీ నడుస్తున్నాయి. ఆ తర్వాత అనేక కొత్త కుటుంబాలు ఏర్పడ్డాయి. తల్లిదండ్రుల నుంచి పిల్లలు, అన్నదమ్ములు వేర్వేరుగా ఉంటున్నా.. ఇప్పటికీ వారందరికీ ఒకే రేషన్‌కార్డు ఉన్న కుటుంబాలు ›2వ పేజీలో

## రుణమాఫీ కోసం రైతులు కరువును కోరుకుంటరు!

కర్ణాటక కాంగ్రెస్ మంత్రి శివానంద్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు

పరిహారం కోసమే అన్నదాతల ఆత్మహత్యలని గతంలో ప్రేలాపనలు

మంత్రి వ్యాఖ్యలపై విపక్షాల ధ్వజం

రాజీనామా చేయాలని డిమాండ్

**(స్పెషల్ టాస్క్ బ్యూరో)**

హైదరాబాద్, డిసెంబర్ 25 (నమస్తే తెలంగాణ): పరిహారం కోసమే రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారని గతంలో వ్యాఖ్యానించిన కర్ణాటక చెరకు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి శివానంద్ పాటిల్.. తాజాగా మరోసారి అన్నదాతలపై నోరుపారేసుకున్నారు. రుణమాఫీ కోసం పదేపదే కరువు రావాలని రైతులు కోరుకుంటున్నారంటూ ›5వ పేజీలో

### రైతులంటే అంత చులకనా?

> 'రైతుల గురించి ఇంత చులకనగా మాట్లాడే వాళ్లు మంత్రులు ఎలా అయ్యారు? రైతులెవరూ కరువు రావాలని కోరుకోరు. ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నా ప్రభుత్వమే వచ్చి తమకు సాయం చేయాలని ఎదురు చూడరు' -కేటీఆర్

63కు చేరిన జేఎన్.1 కేసులు

దేశంలో ఒక్కరోజే 628 సాధారణ కరోనా కేసులు ›2

4054కు చేరిన యాక్టివ్ కేసులు

రాష్ట్రంలో 24 గంటల్లో 10 కొవిడ్ కేసులు నమోదు

భూపాలపల్లిలో ఒకే ఇంట్లో ఐదుగురు బాధితులు

వెయ్యిమందిపై పేటీఎం వేటు ›10

ఏఐ, వ్యయ నియంత్రణ ఎఫెక్ట్

13 ఏండ్ల బాలుడికి గుండెపోటు

ఛాతినొప్పితో ఇంట్లోనే ›6

కుప్పకూలిన సుశాంత్

సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలో ఘటన

కేటీఆర్ నేతృత్వంలో సోమవారం హైదరాబాద్‌లో జరిగిన చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గ బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సబిత, గాంధీ, ప్రకాశ్‌గౌడ్ తదితరులు

# 3 నుంచి బీఆర్ఎస్ సమీక్షలు

## లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహాలు

**పార్లమెంటరీ సెగ్మెంట్ల వారీగా పార్టీ సమావేశాలు**

**బీఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ టికెట్ రంజిత్‌రెడ్డికే?**

**రంగారెడ్డి, వికారాబాద్ నేతలతో కేటీఆర్ భేటీ**

**సమీక్షించుకుని, పారపాట్లను సరిదిద్దుకుందాం**

**రెట్టింపు ఉత్సాహంతో పనిచేద్దామని పిలుపు**

**స్పష్టమైన వ్యూహంతో ముందుకు: రంజిత్‌రెడ్డి**

హైదరాబాద్, డిసెంబర్ 25 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ పార్టీ వచ్చే నెల 3వ తేదీ నుంచి రాష్ట్రంలోని లోక్‌సభ నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహించనున్నది. లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం కానున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను సమీక్షిస్తూనే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అనుసరించాల్సిన వ్యూహాలపై ›2వ పేజీలో

# గ్రూప్-2 వాయిదా?

జనవరి 6, 7 తేదీల్లో పరీక్ష నిర్వహణ కష్టమే

చైర్మన్, ముగ్గురు సభ్యుల రాజీనామాతో గందరగోళం

గవర్నర్ ఆమోదం తెలుపకపోవడంతో సందిగ్ధం

పరీక్ష వాయిదా వేసే అధికారం టీఎస్‌పీఎస్సీకే

పరీక్ష నిర్వహణ అసాధ్యమంటున్న నిపుణులు

ఎగ్జామ్ వాయిదా వేయాలని కమిషన్ నిర్ణయం?

నేడో, రేపో అధికారికంగా ప్రకటించే అవకాశం

హైదరాబాద్, డిసెంబర్ 25 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో గ్రూప్-2 పరీక్షపై సందిగ్ధత నెలకొన్నది. జనవరి 6, 7 తేదీల్లో పరీక్ష జరగాల్సి ఉండగా, టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌తోపాటు మరో ముగ్గురు సభ్యుల రాజీనామా చేసిన నేపథ్యంలో పరీక్ష నిర్వహణ కష్టంగానే కనిపిస్తున్నది. గ్రూప్-2 పరీక్ష మరోసారి రీ షెడ్యూల్ అయ్యే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తున్నది. ఇప్పటికే వివిధ కారణాలతో గ్రూప్-2ను రెండుసార్లు రీ షెడ్యూల్ చేయగా, మూడోసారి కూడా వాయిదా వేయాలని టీఎస్‌పీఎస్సీ నిర్ణయించినట్టు సమాచారం. రాష్ట్రంలో గ్రూప్ -2 క్యాటగిరీ కింద 18 విభాగాల్లో 783 ఉద్యోగాల భర్తీకి నిరుడు డిసెంబర్ 29న టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. 2023 జనవరి 18 నుంచి ›8వ పేజీలో

ప్రాణాలు తీసిన పొగమంచు

**రెండు ప్రమాదాల్లో ఆరుగురి దుర్మరణం**

**అర్ధరాత్రి బైక్ ఢీ కొని ఇద్దరు మృత్యువాత**

**మృతదేహాలను చూసేందుకు ఆటోలో వెళ్తూ లారీ ఢీ కొట్టడంతో మరో నలుగురు**

**నల్లగొండ- మిర్యాలగూడ రోడ్డులో ఘటన**

శంషాబాద్ నుంచి ›6

30 విమానాల దారి మళ్లింపు